# దొందూ - దొందే

అనగనగా ఒక గ్రామంలో ఒక ముసలి పేద బ్రాహ్మడు ఉండేవాడు. అతని కొడుకు కి బాగా నత్తి ఉండేది. పైగా కొంచెం రూప సౌందర్యం తక్కువ అవటంతో పెళ్ళికూతురు దొరక్క నానా అవస్థలు పడుతూ ఉండెవారు.

సరే ఏదోలా ఒక సంబంధం వచ్చింది. పెళ్ళికొడుకు నత్తి బయట పడకూడదు అని ఆ వివాహం కార్యక్రమం అయ్యేంతవరకు పెళ్ళికొడుకు తండ్రి , కొడుకుని ఏమీ మాటలాడనీకుండా చేసి సంజ్ఞలతో పని పూర్తి కానిచ్చాడు.

ఇక పెళ్ళి అయిపోయాక, పెళ్ళి కొడుకు పెళ్ళికూతురు పల్లకీ ఎక్కి ఊరేగుతూ వాళ్ళ సొంత ఇంటికి గృహప్రవేశానికి బయలుదేరారు.

మార్గ మధ్యంలో ఒక చింత చెట్ల తోపు కనపడింది. బాగా పూచిన చింత చెట్లు చూసి మన పెళ్ళి కొడుకు, ఆనందం పట్టలేక తండ్రి ఆజ్ఞ మర్చిపోయి తన నత్తి భాషలో " తింతతెత్లు పూతినాయి తూతినావా " అని పెళ్ళికూతురుతో అన్నాడు.

అంతవరకు ముభావంగా ఉన్న పెళ్ళికూతురు "తూడకేం , పూతే కాలం వత్తే పూతక పో పో పో పోతుందా? " అంది.

ఆహా...ఇప్పటివరకు మన పెళ్ళికొడుకులోనే లోపం ఉంది అని తెలిసి, అప్పటిదాకా పల్లకీ పక్కనే నడుస్తూ ఉన్న నత్తి పురోహితుడు , పెళ్ళికూతురికి కూడా అదే లోపం ఉంది అని గ్రహించి



PDF created with pdfFactory trial version www.pdffactory.com

"గంతకు తగ్గ బొంత దొరికింది. దేవుడు పక్షపాతం ఎన్నటికీ చూపడు" అనుకుని "దొందూ దొందే దొడ్డప్ప" అని తల ఊపాడు.

మరి అదీ "దొందూ దొందే" సంగతి.

Keywords: dondU dondE , hAsya kathalu, telugu lO hAsya kathalu, chamatkAra kadhalu, telugu short stories

www.maganti.org
Vamsi M Maganti
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com